# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :**

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రోటరీక్లబ్ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయి ప్రసాద్ అన్నారు. రోటరీక్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో బొల్లవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగసాయిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు



వినియోగదారుల చట్టాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాంబశివరావు, రోటరీక్లబ్ సభ్యులు ఎస్.రమాదేవి, ఎం.సాంబశివరావు, కన్స్యూమర్ రైట్స్ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పి.వెంకటేష్, కార్యదర్శి కె.కమలాకర్, లీగల్ అడ్వైజర్ వి.పవన్‌కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు కె.నాగేశ్వరరావు, తిరుపతిరావు, జాకీర్ హుస్సేన్, లలితకుమారి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరుని చదువకున్న స్కూల్‌ని విద్య నేర్పిన గురువుని ఏనాటికి మరువకూడదు

**పెదకూరపాడు, నవంబర్ 23 ప్రభాతవార్త :** పుట్టిన ఊరుని చదువకున్న స్కూల్‌ని విద్య నేర్పిన గురువుని ఏనాటికి మరువకూడదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అర్తిమళ్ళ రమేష్ అన్నారు. బుధవారం ఆయన పుట్టిన రోజు వేడుకలు పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులు, ఫ్యాంట్లు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోత పాటు ఉన్నత శిఖరాలకు ఎదిగి మనం చదువుకున్న పాఠశాలను మర్చిపోతున్నామని, అలా మరవకుండా మనం చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి సహకరించి పూర్వ విద్యార్థిగా మరి కొంత మందికి ఆదర్శంగా నిలవాలని రమేష్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచారు. ఈ కార్యక్రమంలో షేక్.ముంతాజ్, అజుముల్లా, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, నెల్లూరు మల్లికార్జునరావు, మక్కెన సాగర్ కృష్ణకుమారి, నూతక్కి ఈశ్వరి, తాళ్ళూరు వీర వసంతరావు, కంచర్ల సుధాకర్, మోదుగుల చంద్రశేఖర్, మస్తాన్ షరీఫ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

**రాజుపాలెం, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలోని ఎంపిపి స్కూల్ నందు బుధవారం మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కమ్యూనిటీ మొబిలైజర్ గడ్డిపతి కోటిరత్నం అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి డిబిఆర్సి కో కన్వీనర్ మే డే వెంకటరమణ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ స్కీమ్స్‌ని అందరూ వినియోగించుకోవాలన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా ఇటువంటి



ఉచిత పథకాలను వినియోగించుకుంటూ ఈ శ్రమ పై, లేబర్ ఇన్సూరెన్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈశ్రమ వల్ల సహజ మరణం సంభవిస్తే రూ.2 లక్షలు, యాక్సిడెంట్లుగా జరిగితే రూ.5 లక్షలు, ఏవైనా కాలు, చేతులు వినిగినట్లయితే రూ.2 లక్షలు లబ్ది పొందే అవకాశం ఉంది. అలాగే లేబర్ ఇన్సూరెన్స్ వల్ల రెండు కాన్పులకు, ఒక కాన్పుకి రూ.2 లక్షల చొప్పున రెండు కాన్పులకు రూ.40 వేలు వచ్చే అవకాశం ఉందన్నారు. అనుకోకుండా యాక్సిడెంట్ల వల్ల ఏమైనా జరిగినప్పుడు రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు భీమా వర్తించే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ స్కీమ్స్‌ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.రోజాకుమారి, ఏఎన్ఎం శశికళ, ఆశ వర్కర్ జి.ప్రమీల, మహిళలు పాల్గొన్నారు.

# చెత్త వేస్తున్నారు...పట్టించుకోండి సారూ

**- మరో పక్క ఇష్టారాజ్యంగా ప్రభుత్వ స్థలాల్లో చెత్త వేస్తుంటే స్పందించని సిబ్బంది**

**సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :** పట్టణంలోని 16వ వార్డు పరిధిలో గార్లపాడు రోడ్డుకు వెళ్ళే రహదారి పక్కనే స్మశాన వాటిక ప్రదేశంలో ఎక్కడో ఖాళీ స్థలాల్లో తొలగించిన చెత్త, పిచ్చి చెట్లు తీసుకువచ్చి వేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు మున్సిపల్



కమిషనర్ షమ్మీ పారిశుద్ధ్య కార్మికులకు అక్కడ ఉన్న చెత్త, చెదారం మొత్తం తొలగించాలని సిబ్బందికి సూచించగా అక్కడ పరిశుభ్ర వాతావరణం ఏర్పడింది. దోమలు, ఈగలు వాలకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధ్వాన్న పారిశుద్ధ్యం కలుగజేసిన ట్రాక్టర్ అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు శివారు వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో బుధవారం అన్నదానం చేశారు. పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన హెచ్.పి.గ్యాస్ అధినేత గుంటుపల్లి వీర భుజంగరాయలు పుట్టిన రోజును పురస్కరించుకొని ఆశ్రమంలోని అనాథ పిల్లలు, వృద్ధుల మధ్య కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా భుజంగరాయలు విద్యార్థులకు, వృద్ధులకు స్వయంగా అన్నదానం చేసి భవిష్యత్తులో ఆశ్రమానికి సహాయ



సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావుకు రూ.5116లు అందజేశారు. భుజంగరాయలు పుట్టిన రోజును పురస్కరించుకొని ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి.గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 75 తాళ్ళూరు జెడ్పీలో ఎగ్జిబిషన్

**పెదకూరపాడు, నవంబర్ 23 ప్రభాతవార్త :** విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ దోహదం చేస్తుందని 75 తాళ్ళూరు పాఠశాల హెచ్ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి, పి.సి. ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి లు అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే బుధవారం పాఠశాల స్థాయి సైన్స్ ఫేర్ నిర్వహించారు. మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్ పాఠ్యాంశాలలో నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వీటిలో ఉత్తమ నమూనా ప్రదర్శనలను మండలస్థాయికి ఎంపిక చేసి పంపను న్నట్లు ఉపాధ్యాయు లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సాంబశివరావు, వెంకటరమణ, సుబ్బారావు, రామయ్య, భాస్కర్‌రెడ్డి, సుగుణవతి పర్యవేక్షించారు. ఈ ప్రదర్శనలను స్థానిక జెబి పాఠశాల విద్యార్థులు తిలకించారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో విజేతలకు బహుమతుల పంపిణీ

**అచ్చంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :**

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అచ్చంపేట కేంద్రంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులకు గ్రంథాలయ సిబ్బంది, అచ్చంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. చిత్రలేఖనంలో జె.ప్రియదర్శన్, ఎం.అవినాష్, ఎం.సుమంత్‌లు, వ్యాసరచనలో సి.హెచ్.భార్గవ్, ఎం.రమణానాయక్, ఎం.అవినాష్‌లు గెలుపొందారు. అలాగే వకృత్వం పోటీలలో జి.యశ్వంత్, డి.శివశంకర్, ఎం.సంజీవ్‌రెడ్డి, క్విజ్ పోటీలలో డి.నరేంద్ర, సి.హెచ్.భార్గవ్, జి.కార్తీక్‌లు బహుమతులు గెలుచుకోవడం జరిగిందని గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

# ఎన్ని ఆటంకాలు వచ్చినా రైతుల కోసం ఎడ్ల పందాలు నిర్వహిస్తాం

**జాతీయస్థాయి ఎడ్ల పందాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త:** రైతుల కోసం ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎడ్ల పందాలు కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జాతీయ స్థాయి



ఎడ్ల పందాలను వీర్ల దేవాలయ సమీపంలో ఉన్న ప్రాంగణంలో ఆయన ప్రారంభించారు. అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నిరాటంకంగా వైసీపీ ఆధ్వర్యాన ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాలకు విశేష ఆదరణ లభించిందన్నారు. రైతులకు మేలు చేయాలని వీర్ల అంకమ్మ తల్లి, చెన్నకేశవస్వామి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈనెల 25వ తేదీన జరగనున్న చాపకూడు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫి, షేక్ అక్బర్, బొమ్మిన అల్లయ్య, మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, యూత్ కన్వీనర్ చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, చీతిరాల కోటేశ్వరరావు, పంగులూరి వెంకట నరసయ్య, చెన్నకేశవస్వామి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ చల్లా ప్రసాద్, గాడిపర్తి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు భారీ బందోబస్తు

**పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు**

**కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త:** పల్నాటి వీరారాధన ఉత్సవాల సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని సీఐ దార్ల జయకుమార్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలను పురస్కరించుకొని కోడి పందాలు, పేకాట, కోత ముక్కలు, బెట్టింగ్‌లు తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవాల ప్రాంగణానికి ఎలాంటి వాహనాలను అనుమతించేది లేదన్నారు. ఆర్టీసీ బస్సులు డిపోలోనే నిలపాలని, ప్రయాణికులు గుర్తుంచుకోవాలని అన్నారు. పట్టణానికి నాలుగు కూడళ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ప్రైవేటు వాహనాలు ఆ ప్రాంతంలోకి వస్తే కేసులు నమోదు చేస్తామని



హెచ్చరించారు. ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యాన గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్ ఆదేశాల మేరకు ఉత్సవాలకు 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎస్ఐ రామాంజనేయులు, ఏఎస్ఐ శేఖర్, సిబ్బంది ఉన్నారు.

# యేలూరి హాస్పటల్లో అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు

**గుంటూరు మెడికల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్డులోని యేలూరి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోనికి వచ్చాయని హాస్పటల్ నిర్వాహకులు,జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ యేలూరి రామకృష్ణ,డాక్టర్ మానస దంపతులు తెలిపారు.ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ యేలూరి రామకృష్ణ మాట్లాడుతూ 50 పడకల ఆరోగ్యశ్రీ వార్డును ఏర్పాటుచేశామన్నారు.అందులో ఆర్థోపెడిక్,పాలిట్రామా,న్యూరాలజీ,న్యూరోసర్జరీ జనరల్ అండ్ ల్యాపరోస్కాపిక్ సర్జరీ,తదితర చికిత్సలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలందిస్తున్నామని చెప్పారు.ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో ఆస్పత్రి సిఇవో యోహాను తదితరులు పాల్గొన్నారు.

# కిలారి రోశయ్య అయ్యప్ప పూజలు - అన్నప్రసాద వితరణ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక మల్లారెడ్డినగర్‌లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఎంకేఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 17నుంచి డిసెంబర్ 21వరకు జరుగుతున్న సద్ది కార్యక్రమానికి బుధవారం పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కిలారి రోశయ్య దంపతులు,ఎమ్మెల్సీ ఉమా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.తొలుత కిలారి రోశయ్య దంపతులు అయ్యప్పస్వామికి అభిషేకాలు చేసి అయ్యప్ప మాలాదారులకు సద్ది వితరణ చేశారు.



కార్యక్రమంలో అన్నదాన కమిటీ ఛైర్మన్ గుంటూరు వేమారెడ్డి,సీతారామిరెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ వాహనాలకే ప్రాధాన్యత

**గుంటూరు విద్య, నవంబర్ 23, ప్రభాతవార్త :**

శక్తివంతమైన,ఇంధనాన్ని మరింతగా పొదుపు చేయగల న్యూ ఈకోలో పర్యావరణహితంగా ఉంటటమే కాకుండా కాలుష్య రహితమైన వాతావరణాన్ని కల్పిస్తుందని సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు.ద్విప్రయోజనాత్మకమైన వాహనంగా,కస్టమర్ల అవసరానికి అనుగుణంగా మార్చుకోగల ఇంటీరియర్ స్పేస్ కలిగిన ఒక ప్రాక్టికల్ వాహనం కోరుకుంటున్న ఎంటర్‌ప్రైన్యూల డిమాండింగ అవసరాలను ఇది భరోసాతో తీరుస్తుందని మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు.

# కాప్-27 సదస్సు పెద్దప్లాప్ షో : 'అవగాహన'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

1995లో బెర్లిన్‌లో జరిగిన కాప్-1 నుండి ఈజిప్టులో రెండురోజుల క్రితం ముగిసిన కాప్-27సదస్సు వరకు జరిగిన అన్నిసదస్సుల్లో తాజాగా జరిగిన ఈ కాప్-27 సదస్సే అతిపెద్ద ప్లాప్ షో అని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో విశ్లేషకులు విమర్శించారు.ఈ చర్చాగోష్టిని విశ్రాంత ప్రిన్సిపాల్,విశ్లేషకులు ముప్పాళ్ళ ప్రసాదరావు ప్రారంభిస్తూ ఈజిప్టులో జరిగిన వాతావరణ మార్పుల సదస్సు కాప్-27 కంటితుడుపుకే పరిమిత మైందని,అంచనాలను అధఃపాతాళానికి తీసికెళ్ళిందన్నారు.విద్యావేత్త ఎస్.



రవిబాబు మాట్లాడుతూ వేడెక్కుతున్న భూమితో తీవ్రంగా నష్టపోతున్న దేశాలకు పరిహార చెల్లింపులకు అంగీకారం కుదరటం,అందుకు ఒక నిధి ఏర్పాటు చేయాలని నిర్ణయించడం స్వాగతించదగిన అంశమన్నారు. చర్చలో ఆర్.వి.సింగరయ్య,అధ్యాపకులు సుబ్బారెడ్డి,మల్లేశ్వరరావు,మురళీకృష్ణలు ప్రసంగించారు.

# రానున్నది మరలా వైకాపా ప్రభుత్వమే

**మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్**

**మాచర్ల, నవంబరు 23 ప్రభాతవార్త:** చంద్రబాబు కాసేపు తనను తిట్టారంటాడు.. ఇంకాసేపు తన భార్యను ధూషించారంటూ ఏదేదో చేస్తాడు.. ఈ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.. నారా రానీ, ఇంకెవరైనా రాని మరలా అధికారం చేపట్టేది మన ప్రభుత్వమేనని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలోని పార్కు సెంటర్లో ఏర్పాటు చేసిన స్వర్గీయ పిన్నెల్లి సుందరరామిరెడ్డి విగ్రహావిష్కరణకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రతిపక్ష నేతలందరూ కలిసికట్టుగా వస్తున్నారని, అయినప్పటికీ ఏం చేయలేరని, వారందరిని బంగాళఖాతంలో కలిపేస్తామని అన్నారు. అచ్చంనాయుడు, అయ్యన్నపాత్రుడును అరెస్ట్ చేశారని గందరగోళం చేస్తున్నారని, తప్పుడు పనులు చేస్తే అరెస్ట్ చేయరా అంటూ మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.



**నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాం- ఎమ్మెల్యే పీఆర్కే**

ఎన్ని కష్టాలు వచ్చినా మా బాబాయి సుందరరామిరెడ్డి హయాం నుంచి ఇప్పటి వరకు ప్రజలకు అండగా ఉన్నామని, ఇకపైనా ఉంటామని ప్రభుత్వ విప్,మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా తాము జనం వెంటే ఉంటామన్నారు. ప్రాణం ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డితో ఉంటామన్నారు. తనపై నియోజకవర్గంలో నలుగురు పోటీ చేసి ఓడిపోయారని, ఈ సారి ఆ నలుగురు కలిసి తనపై పోటీ చేసినా సరే.. విజయం మనదేనంటూ ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకొని మరలా ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ముందుగా పట్టణంలో వైసీపీ శ్రేణులు భారీ బైకు ర్యాలీ నిర్వహించింది. నేతలు శ్రీచెన్నకేశవస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు నంబూరి శంకరరావు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్ పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా జయంతి

**మాచర్ల, నవంబరు 23 ప్రభావవార్త :** భగవాన్ సత్యసాయిబాబా జయంతిని బుధవారం పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో ఘనంగా నిర్వహించారు. హైదరాబద్‌కు చెందిన అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచంద్ర, మాచర్ల మండలం అలుగురాజుపల్లిలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ జున్నా



శ్రీనివాసరెడ్డిలు హాజరై సత్యసాయిబాబా చిత్రపటం వద్ద పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మందికి అన్నదానం చేశారు. అనంతరం బాలచంద్ర, శ్రీనివాసరెడ్డిలను దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలంగి నాగేశ్వరరావు, శ్రీసత్యసాయి విద్యావిహార్ కన్వీనర్ అక్కినేని అనిల్‌కుమార్, జక్కా శ్రీనివాసరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో తనిఖీ

**మాచర్ల, నవంబరు 23 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ డిపో, గ్యారేజీలను బుధవారం నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదాం సాహెబ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. చిల్లర విషయంలో మహిళల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఫిర్యాదులకు ఎటువంటి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. ఖర్చు తగ్గించుకొని సంస్థ అభివృద్ధికి దోహదపడాలన్నారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు



ప్రయాణికులు ఆసరాగా ఉంటూ సహకరించాలన్నారు. అనంతరం గ్యారేజీలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆదాంసాహెబ్‌ను దుశ్శాలువలతో సన్మానించారు.

# నడకబృందం సభ్యులను సేవలను విస్తరించాలి

**మాచర్ల, నవంబరు 23 ప్రభావవార్త :**

నడక బృందం సభ్యులు తమ సేవలను విస్తరించాలని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని కోదండ రామాలయంలో చేపట్టిన అన్నదానం బుధవారంతో ముగిసిందిరీ సందర్భంగా



ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నడకబృందం సభ్యులు సేవలు అందరికీ ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. ఈ సేవలను మరింత విస్తృతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవనాసి కోటేశ్వరరావు, పోలిశెట్టి పిచ్చయ్య, తిరుపతయ్య, వెంకటరెడ్డి, వెంగళరెడ్డి, పోలూరి నరసింహారావు, సత్యనారాయణ, రామ్మూర్తి, రామారావు, శ్రీనివాసరావు, డాక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

**బీసీ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు**

**వెల్దుర్తి, నవంబరు 23 ప్రభావవార్త :**

బీసీ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలోబోయిన రామచంద్రారావు బుధవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఓర్సు బాలవీరాస్వామి నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన



కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. అలాగే సంఘ మాచర్ల నియోజకవర్గ కన్వీనర్‌గా డాక్టర్ సైదులు ఎన్నికయ్యారు. వీరికి బీసీ సంఘ నేతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందరాచారి, కాశీపతి, జ్యోతి, దేరంగుల వెంకయ్య, యశ్వంత్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన పల్నాటి వీరారాధన ఉత్సవాలు

**ఉత్సవాలలో రాచగావు ప్రారంభం**

**కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త:**

పల్నాటి వీరారాధన ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మేకపోతు మెడకు గావు పెట్టడంతో రాచగావు కార్యక్రమాన్ని పీఠాధిపతి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వీరాచారవంతులు కొణతములతో నిధి (కారంపూడి) మీదకు వచ్చారు. నాగులేరు (గంగదారి మడుగు)లో స్నానం చేయించి పట్టణంలో గ్రామోత్సవంలో పాల్గొన్నారు. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు వీర్లదేవాలయంలో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్, ఆచారవంతులు పాల్గొన్నారు.

